

# మాటా మంతీ

-సాయి పద్మ



***26***

# అబ్యూజ్ అనబడు హింస .. పలురకాలు

**ఈసారి** మొదటిసారిగా నేను, నా కాలమ్ పంపటం కొంచం లేట్ చేసాను. విపరీతమైన ఎండ దెబ్బ తగలటం వల్ల. ముఖ్యంగా కొన్ని సర్వీస్ ఆక్టివిటీస్ కోసం వెళ్లి రావటం వల్ల, బాగా ఎండ దెబ్బ తిన్నాను. ఇంకా రీల్ అవుతున్నాను దాని నుండి. ఇకపోతే, ఇవాళ అబ్యూజ్ గురించి మాట్లాడుదాం అనుకుంటున్నాను. ఈ మధ్య కాలంలో విపరీతంగా వినబడుతున్న పదం ఇది. ఎన్ని రకాల అబ్యూజ్ లు.. ఎన్ని మానసిక హింసలు ? ఎన్ని కథలు? ఎన్ని వెతలు.

ఎందుకు ఇంత అబ్యూజ్ జరుగుతోంది అని ఆలోచిస్తే, కొన్ని విషయాలు బోధపడతాయి. అన్నిరకాల హింస వెనుక , వొక కల్చర్ , వొక కంట్రోల్ మెకానిజం ఉంటుంది. నేను నాకు తెలిసిన అబ్యూజ్ ని , రకరకాల పాత్రలలో వివరించే ప్రయత్నం చేస్తాను. అంతర్లీనంగా ఎప్పుడు అబ్యూజ్ కి పూర్తిగా లొంగిపోయి, ఇదే మన జీవితం అనుకుంటామో, చాలా మందికి తెలీదు. ఏది, ఎంతవరకూ ఎలా భరించాలి అన్నది మనిషి మనిషి నిర్ణయించుకోవలసిన విషయమే అయినా.. హింస అనేది, ఎవరు ఎవరి మీద చేసినా, విక్టిం యొక్క మానసిక, శారీరక ఆరోగ్యానికి తీరని గాయం కాబట్టి.. చాలా హింసలను మొదట్లోనే ఆపాల్సిన అవసరం ఉంది.

ఇక పాత్రల విషయపరంగా అబ్యూజ్ రకాలలోకి వద్దాం ..

Spousal Abuse– భార్య/భర్త పై వొకరిపై వొకరి హింస :

ఇప్పుడు సగం పైగా, కేసులు ఇవే. ముఖ్యంగా spousal అని రాసినా, భార్య పై మానసిక/శారీరక హింస అనే ఎక్కువ అర్ధం చేసుకోవాలి. జరుగుతున్న విషయాలను బట్టి, కానీ, భార్య భర్తపై చేసే అబ్యూజ్ కేసులు కూడా చాలా స్టడీ గా పెరుగుతున్నాయి. భార్యపై జరుగుతున్న హింసని పరిశీలిస్తే, అప్పటిదాకా, ఎంతో ఈక్వల్ వాతావరణంలో పెరిగిన అమ్మాయి కూడా, పెళ్లి కాగానే, భరించటం తప్పనిసరి అనుకుంటుంది. దానికి తోడు, సర్దుకుపోవాలి అంటూ చెప్పే, సోషల్ కండిషనింగ్ తోడు ఎలానూ ఉంది. ఈ ప్రాసెస్ లో ఎంత చదువుకున్న అమ్మాయి అయినా, తాను కుటుంబ గౌరవానికి, అస్తిత్వానికి ప్రతీకను అనుకుంటుంది. పైగా, భార్య అనేది వొక మనిషిగా కంటే, వొక కుటుంబపు ఆస్తి గా పరిగణించే ఈ సమాజంలో, అలా నమ్మటం వాళ్ళ ఆడవాళ్ళకి వొక కంఫర్ట్ దొరుకుతుంది మొదట్లో, దాన్ని సోషల్ acceptance అనవచ్చు. కొన్నేళ్ళ, తర్వాత గానీ , తాము శారీరకంగా , మానసికంగా హింస కు గురి అవుతున్నామని వాళ్లకి అర్ధం కాదు. వొక్కోసారి అర్ధం అయేటప్పటికి చాలా ఆలస్యం జరుగుతుంది. హింసను ముందు విక్టిం ఐడెంటిఫై చేసుకోవటం ముఖ్యం.

Parental Abuse– పేరెంట్స్ పిల్లల మీద/ పిల్లలు పేరెంట్స్ మీద చేసే అబ్యూజ్:

మన సమాజానికి రెండూ కొత్త కాదు. దండం దశగుణం భవేత్ దగ్గరనుండీ...Spare the rod, Spoil the child దాకా చెప్పేది వొక్కటే, శారీరక దండన ద్వారా క్రమశిక్షణ వస్తుందని. ఈ వాదన ఎందుకో కరక్ట్ అని నాకు అనిపించదు. ఈ వాదనకి, ప్రస్తుతపు లైఫ్ స్టైల్ లో ఇంకో విషయం తోడు అయింది, ఏంటీ అంటే, తల్లితండ్రుల నో కాన్ఫ్లిక్ట్ జోన్. అంటే, ప్రస్తుతపు బిజీ వాతావరణం లో ఎవరికీ టైం లేదు. కాబట్టి దొరికిన కాస్త టైం పిల్లలతో, ఆరోగ్య కరమైన చర్చ, వాదన కన్నా , వొక్క దెబ్బ వేసి గానీ, లేదా లైఫ్ స్టైల్ యొక్క హంగులు పరిచయం చేసి గానీ..విషయం దాటవేస్తున్నారు. ఉదాహరణకి తల్లి మీద తప్పులు తోసే తండ్రి, తండ్రి అబ్యూజ్ ని పిల్లల ముందు భరించే తల్లి, లేదా తన త్యాగాన్ని పిల్లలముందు గ్లోరిఫై చేసే పేరెంట్స్ , చెసేది, వొక విచిత్రమైన హింస. ఇకపోతే, పిల్లలు తల్లితండ్రుల మీద చేసే హింస కూడా తక్కువేం కాదు, పరుషంగా మాట్లాడటం, జీవితకాలపు వొంతరితనాన్ని వాళ్లకి బహుమతి గా ఇవ్వటం, ఇలాంటివి. ఇక్కడ అబ్యూజ్ కత్తికి రెండు వైపులా పదునే.

ఇవి ముఖ్యమైన హింసలు అయితే, ఇంకా రకరకాల హింసలు ఉన్నాయి. ప్రతీ మనిషికీ, కుటుంబం ముఖ్యమైన, అవసరమైన అస్తిత్వపు యూనిట్. దాని నుంచి ఎదుర్కొనే హింసలు కొన్ని రాసేను. మిగతావి తర్వాత.

an eye for an eye.. makes whole world blind అన్నారు గాంధీజీ. ఆల్రెడీ మనం వొకరి కన్ను మరొకరు పొడుచుకొనే స్టేజీలోనే ఉన్నాము. ఈ కామన్ బ్లైండ్ నెస్ నుండి , అందరూ రక్షింప బడాల్సిన అవసరం ఉంది.

మళ్ళీ, వచ్చే నెల సరిగ్గా సమయానికి కలుద్దాం

***( కొనసాగింపు వచ్చేనెలలో)***

Post your comments